www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 109 | శనివారం | 15, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలి



- స్థల సేకరణ.. అనుమతులపై సీనియర్ అధికారులు దృష్టి సారించాలి
- కలెక్టర్లు క్షేత్ర స్థాయి పరిశీలనలు చేపట్టాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మా ణాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్ర వారం సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కొడంగల్, మధిర, హుజూర్ నగర్ ల్లోని స్కూళ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, మార్చి 20వ తేదీన పనులు ప్రారంభిస్తామని

మిగతా 2లో..

## మోదీ బీసీ కాదు.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ

- ఆయన పుట్టుకతోనే ఉన్నత కులం
- కేసీఆర్.. ప్రజలను దోచుకున్న నీ కొడుకును, అల్లుడిని, బిడ్డను కొట్టు
- మళ్లీ బయటకు వచ్చి చేసేదేముంది?
- సోషల్ మీడియాతో ఏం చేస్తారు?
- దండం పెట్టి దండాలు పెడితే పదవులు రావు
- ఇచ్చిన మాట ప్రకారం సబ్ కమిటీ ఏర్పాటు చేసి కులగణన ప్రక్రియ పూర్తి
- గల్లీలో పేదల కోసం పనిచేసే వారినే పదవులు
- యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన చాలామంది జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో రాణించారు. రాజకీయాల్లో యువజన కాంగ్రెస్ మొదటి మెట్టు. ప్రజల వద్దకు వెళ్లి పేదల కోసం పనిచేస్తేనే రాజకీయాల్లో రాణిస్తారు. కాంగ్రెస్ కార్యకర్తలు భుజాలు కాయలు కాసేలా జెండాను మోసి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం.

ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెస్ పై ఉంది. పార్టీ అనుబంధ విభాగాల్లో బాధ్యత తీసుకున్న వారికి ప్రభుత్వంలో స్థానం కలిపిస్తామని ఆనాడు చెప్పాం. 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులను అనుబంధ విభాగాలకు అందించాం. కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. దండం పెట్టి దండాలు పెడితే పదవులు రావు. అలాంటి వారు పదవుల సంగతి మరచిపోండి. ఢిల్లీ నుంచి పైరవీలతో కాదు.. గల్లీలో పేదల కోసం పనిచేసే వారినే పదవులు వరిస్తాయి.

మిగతా 2లో..



### మోదీకి రేవంత్ రెడ్డి సర్టిఫికెట్స్ అవసరం లేదు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

3లో...




## మంచి జీవితాన్ని త్యాగం చేసిన ఘనత దేవేందర్ గౌడ్‌దే

- దేవేందర్ గౌడ్ ఆ నాడు గోడలపైన టీజీ అని రాయించారు
- మా ప్రభుత్వం రాగానే టీఎస్‌ను టీజీ గా మార్చాం
- దేవేందర్ గౌడ్ లాంటి వారు క్రియాశీలక రాజకీయాల్లో లేకపోవడం తెలంగాణకు తీరని నష్టం
- విజయ తెలంగాణ పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): వ్యక్తిగతంగా నేను చాలా అభిమానించే నాయకుల్లో దేవేందర్ గౌడ్ అగ్రస్థానంలో ఉంటారు. పుస్తకంలో దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమ చరిత్ర ను ప్రజల కోణంలో పొందుపర్చారు. కొంత మంది తెలంగాణ ఉద్యమ చరిత్రను తమకనుకూలంగా మలుచుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువకుల త్యాగాలను చరిత్రలో లిఖించాలి. ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక రాజకీయ పార్టీ నే తెలంగాణ అని చరిత్రలో రాసే ప్రయత్నం చేశారు. తెలంగాణ కోసం దేవేందర్ గౌడ్ ఆ నాడు తీసుకున్న

మిగతా 2లో..



## ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం

- సెమీ అర్బన్, రూరల్ జోన్లలో పర్యాటకానికి ప్రోత్సాహకాలు
- అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి
- పర్యాటక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేద న్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శు క్రవారం సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో..

## జాతీయ భావనతో బీజేపీని గెలిపించండి

- తెలంగాణను అప్పులపాలు చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- పటాన్‌చెరులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): 2014 ముందు దేశం ఏ విధంగా ఉండేదో, నేడు ఏ విధంగా ఉందో ఉపాధ్యాయులు, పట్టభద్రులు రాష్ట్రప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

2014కు ముందు ఉగ్రదాడులు, కర్ఫ్యూలు, దాడులు బాంబ్లాస్ట్ లే చూసేవార మన్నారు. లుంబినీ, గోకుల్ చాట్, దిల్ సుఖ్ నగర్ సాయిబాబా టెంపుల్ వద్ద పేలుళ్లు జరిగాయన్నారు. మెహిదీపట్నంలో అడిషనల్ ఎస్పీ కృష్ణప్రసాద్, ఏసీపీ సత్తయ్యను ఉగ్రవాదులు చంపారన్నారు. ముంబాయిలో మధ్యాహ్నం 2 గంటలకు ఏడు రైళ్లను పేల్చిన చరిత్ర ఉగ్రవాదులదన్నారు. మోదీ పాలన పదేళ్లలో పరిస్థితులను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. పాక్ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేశామన్నారు. ఈ నెల 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయుల నియోజకవర్గానికి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్ చెరులో జరిగిన సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగిం చారు. 1969లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 360 మందిని చంపించారన్నారు. ఊరేగిం పులు, ఉద్యమాలేంటని కర్కశంగా చంపార న్నారు. ఏడో తరగతి విద్యార్థిని రేణుక కూడా అప్పుడు చనిపోయిందని గుర్తు చేశారు. 2014లో ఆంధ్ర నుంచి విడిపోతున్నప్పుడు తెలంగాణ బడ్జెట్ అన్ని ఖర్చులు పోనూ ఆదాయంలో మిగులు ఉండేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉండేదన్నారు. కేసీఆర్ పుణ్యమా అని 8 లక్షల కోట్లు అప్పు అయ్యిం దన్నారు. అప్పుచేసి దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రియల్‌ఎస్టేట్, కాంట్రాక్టర్లు ఏ ఒక్కరూ సంతోషించడం లేదన్నారు. ప్రభుత్వం టెండర్లు వేస్తే పాల్గొనే పరిస్థితి లేదన్నారు. జీహెచ్ ఎంసీలో వీధి లైట్లను వేసే వారికి కూడా ఏడు నెలలుగా జీతాలివ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఐదువేల కోట్ల రూపాయలు జీహెచ్ ఎంసీ బాండ్లు ఉంటే అవి కూడా కరిగిపోయా యన్నారు. జీహెచ్ ఎంసీ మౌలిక వసతులు కల్పించే పరిస్థితుల్లో

మిగతా 2లో..

## తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ

- మోడీ సర్కార్‌కు తెలంగాణ ప్రజాగ్రహం తప్పదు
- కేంద్రం వివక్షతపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాల్సిందే
- కేంద్రం నిధులు ఇవ్వదు.. విభజన హామీలు అమలు చేయదు
- కేంద్రంపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రానికి నయా పైసా నిధులు ఇవ్వకుండా, రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా వివక్షత చూపుతున్న బీజేపీ నేతృత్వంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజాగ్రహం తప్పదు అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని చిన్నారెడ్డి ఆరోపించారు. పార్లమెంట్లో బిల్లు పాస్ అయి రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిసారి అక్కసును వెళ్ళగక్కుతూనే ఉన్నారని చిన్నారెడ్డి అన్నారు.

ఆ అక్కసును మనసులో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణపై కక్ష సాధిస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

మిగతా 2లో..



## రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉద్యాన పంటలకు ప్రోత్సాహం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఫిబ్రవరి14(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశాం, ఆ విధానాన్ని కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను కొనసాగిస్తామని

మిగతా 2లో..



## ఎస్సీ వర్గీకరణ ఏ కులానికి, ఏ మతానికి వ్యతిరేకం కాదు

- ఎస్సీ వర్గీకరణ అమలుతో వెనకబడ్డ కులాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ చేరుతాయి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి .

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తూ అందుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని 57 ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం ఆధ్వర్యంలో వచ్చిన ప్రతినిధులు హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 2లో..

## తెలంగాణ సమాజమంతా దుమ్మెత్తి పోస్తున్నది..

- రేవంత్ రెడ్డి బుద్ధి మాత్రం పెరగలేదు
- తెలంగాణ సమాజమంతా రేవంత్ రెడ్డిని ఛీ కొడుతున్నది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి పీఠం దక్కినా.. రేవంత్ రెడ్డి బుద్ధి మాత్రం పెరగలేదు. పని చేతగాక.. పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నడు. తెలంగాణ సమాజంలో జీవించే హక్కు కేసీఆర్‌కు లేదని రేవంత్ అంటున్నడు. ఎవరికి సమాజంలో జీవించే హక్కులేదో ప్రజలను అడుగుదమా?

నీ నియోజక వర్గం కొడంగల్ లేకా నీ సొంతూరు కొండారెడ్డి పల్లిలో అడుగుదమా? రేవంత్ రెడ్డి నీకు వచ్చే దమ్ముందా? తెలంగాణ సమాజమంతా రేవంత్ రెడ్డిని ఛీ కొడుతున్నది. దుమ్మెత్తి పోస్తున్నది. ఎలుక తోలు తొచ్చి ఎన్నాళ్ళ ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు అనే సామెత ను అక్షరాల చాటుకుని రేవంత్ రెడ్డి తన దిగజారుడుతానాన్ని మరోమారు ప్రదర్శించారు. సీఎం పదవిలో ఉంటూ చిచోరా భాష మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు

మిగతా 2లో..





# చిలుకూరు దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన మంద కృష్ణ మాదిగ

**మొయినాబాద్ ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు లో గల బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇటీవల దాడికి గురి కాగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ శుక్రవారం బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించడం జరిగింది.

రంగరాజన్ తో మాట్లాడి సంఘటన జరిగిన తీరును వివరాలు తెలుసుకున్నారు.వారికి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పైన దుండగులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు ఘటన విషయాన్ని తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్లో పరామర్శించిన విషయాలు కొన్ని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో హెూంశాఖ కూడా ముఖ్యమంత్రి కాబట్టి ఇలాంటి ఘటనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు మరెక్కడా జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి కోరారు అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అందరితో సమానత్వంతో ఉన్నటువంటి రంగరాజన్ పై దాడి జరగడం పట్ల ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో దేవాలయాలలో స్వామివారి సేవలో అర్చకులకు అలాగే చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్ మరియు వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.

# ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు, గంధంగూడలలో డంప్ యార్డ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టాలని ఆయా కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను వారు మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను వారు వివరించారు. ప్రధానంగా భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో జలమండలి వారు అందించే కుళాయి నీళ్లపై ట్యాంకర్లపై ఆధార పడాల్సి వస్తుందన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భావితరాలకు నీటిని అందించేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ ను డంప్ యార్డ్ సమీపంలో నిర్మించాలన్నారు. బాధిత కాలనీలను దృష్టిలో ఉంచుకొని ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తే ప్రజలకు మేలు చేసిన వారవుతారని అన్నారు. ఈ మేరకు గత ఆరు నెలలుగా ఓవర్ హెడ్ ట్యాంక్ కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, అందులో భాగంగా ఎమ్మెల్యేను కలిసి విన్నవించినట్లు వార్తలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జలమండలి అధికారులతో మాట్లాడారు. సాధ్యమైనంత త్వరగా నూతన ఓవర్ హెడ్ ట్యాంకులు



నిర్మించాలని ఈ మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.







# రాజేంద్రనగర్ నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన ప్రధాన కర్తవ్యమని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రూ.5.50 కోట్ల సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా నెక్నాంపూర్, పుప్పాలగూడలలో బస్తీ దవాఖానాలను ప్రారంభించారు. వార్డ్ నెంబర్ 8, 18, 4 లలో రూ.2.31 లక్షలతో కాళోజి పార్క్, కేసిఆర్ పార్క్, అబ్దుల్ కలాం పార్కులో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు.

రూ.95 లక్షలతో వార్డు నెంబర్ 18 పుప్పాలగూడలో నిర్మించిన సీవరేజ్ లైను, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.రూ.30 లక్షలతో వార్డు నెంబర్ 11 నెమలి నగర్ లో నిర్మించనున్న బస్తీ దవాఖానాను ప్రారంభించారు. రూ.1.95 లక్షలతో నెమలి నగర్‌లో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన గేయమని వివరించారు. ఎవరికీ ఎలాంటి సమస్యలు తలత్తిన తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 14(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

గత జనవరి నెల 28న జరిగిన టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిధులుగా హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు శుక్రవారం ఉదయం రాష్ట్ర మంత్రి ని కలిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.

**విశ్రాంత ఉద్యోగుల ప్రధాన సమస్యలు**

తెలంగాణలో టీజీఎస్ఆర్టీసీ నుండి ఉద్యోగ విరమణ చేసిన వారు సుమారు 32,000 మంది ఉన్నారు. వీరిలో చాలామంది పేద కుటుంబాలకు చెందినవారు. పెన్షన్ లేని కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం కింది అంశాలను కోరారు.

1. ఆసరా పెన్షన్ – ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు.
2. తెల్ల రేషన్ కార్డులు – అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు అందించేందుకు.
3. ఉచిత ప్రయాణ సౌకర్యం – టీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉద్యోగుల భార్యా భర్తలకు తెలంగాణవ్యాప్తంగా ఉచిత ప్రయాణం.
4. మరణానంతరం ఆర్థిక సహాయం %–% ఉద్యోగి మరణించిన వెంటనే నామినీకి ?30,000 సత్వరంగా అందించేలా చర్యలు.
5. రిటైర్డ్ ఉద్యోగులకు %కా% 2017 ను అమలు చేసి బకాయిలను త్వరిత గతిన విడుదల చేయాలని,
6. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో అసోసియేషన్ భవనం నకు 1000 గజాల స్థలం నిధులు మంజూరు చేయాలనీ కోరారు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు.బి వి కోటయ్య, ప్రధాన కార్యదర్శి యస్.బుచ్చిరెడ్డి, కార్యదర్శులు బి. రామచంద్ర గౌడ్, బి యస్ రెడ్డి తదితరులున్నారు.






# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


**పెద్ద శంకరంపేట వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 14**

పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఈ స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతుల ప్రధానం చేశారు ఈ స్వయంపరిపాలన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎన్ నవీన్ కుమార్, డి ఈ ఓ గా ఎండి .రియాజ్, కలెక్టర్ ఎస్.కె రెహాన్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు సత్య కుమార్, సుధీర్, దయానంద్, హనుమండ్లు, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేసులను సత్వరమే పరిష్కరించాలి

**- మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్..**

**పెద్ద శంకరంపేట్: (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 14:** కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడి కేసుల



వివరాలు తెలుసుకున్నాడు.. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.. పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా కేసుల వివరాలపై పలు రికార్డులను పరిశీలించి ఆరా తీశారు.. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు : లింగంగౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ లోని జలవిహార్ లో మాజీ హెూంశాఖ మాత్యులు,రాజ్యసభ సభ్యులు టి. దేవేందర్ గౌడ్ రచించిన "విజయ తెలంగాణ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలంగాణ



విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్ర మోహన్ రాయి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోద రవీందర్. జాజుల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు కు ముఖ్యమంత్రి పీఠం దక్కినప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు అని 62 శాతం ఉన్నటువంటి బీసీలు ఇప్పటికీ ఓట్లు వేసే యంత్రాలు గానే ఉన్నారని అరశాతం లేని వాళ్ళు కూడా ముఖ్యమంత్రి పదవులు అనుభవిస్తున్నారని సామాజిక తెలంగాణ కోసం బడుగు బలహీన వర్గాలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# బీజేఎంసీలో చెత్తా సేకరణను వేరు చేసి అందించాలి

**- కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్తను వేరు చేసి అందించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ విబిఎస్ నగర్ కాలనీ, 19వ డివిజన్ మైకేల్ కాలనీ, 8వ డివిజన్‌లోని బృందావన్ కాలనీలో ఇంటింటికి తిరిగి చెత్త



సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఈ మేరకు అందరూ ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, శ్రీధర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.





# మోత్కూరు బిక్కేరు వాగుకు జలకళ



**ఆనందంలో రైతులు**

మోత్కూరు ఫిబ్రవరి 14 ( వార్త వేదిక సూర్య) గంధమల్ల రిజర్వాయర్ నుంచి గత 15 రోజుల కిందట రిజర్వాయర్ గేట్లు ఎత్తివేయడంతో గోదావరి జలాలు ఆలేరు నుంచి మోత్కూరు బిక్కేరు వాగులోకి శుక్రవారం నాడు నీరు ప్రవహిస్తుంది.యాసంగి వరిపంట ఎండిపోతున్న ఈ వేసవి తరుణంలో పచ్చని పొలాలను ఈ నీటి విడుదల చేయడం పట్ల అయకట్ట రైతులు చిప్పలపల్లి కొండయ్య, కడారి మల్లయ్య లు, ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ కూడా వేసవికాలంలో వాగులో నీటి సామర్థ్యం లేదని నేడు రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో నీటి విడుదల చేయడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

భువనగిరి :ఫిబ్రవరి 14(వార్త వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు ల ఆధ్వర్యంలో భువనగిరిలో జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ ను దగ్ధం చేశారు.

శుక్రవారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. షమీం అక్తర్ రిపోర్ట్స్ పత్రులను దగ్ధం చేశారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య, దొంత సత్యం, అరిగే శంకర్, బొంతల నర్సింగరావు ,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్ ,నిలుగొండ శివ శంకర్ ,బత్తుల బాబు, కస్తూరి సత్యనారాయణ,

ఎడబోయిన రమేష్, భూతం యాదగిరి , ఉద్యోగుల సంఘం నాయకుడు గడ్డం యాదగిరి, మాదాసు వినోద్, సంగిశెట్టి స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేతన్న పొదుపు పథకాన్ని అర్హులైన చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు ఫిబ్రవరి 14 ( వార్త వేదిక సూర్య): అర్హులైన చేనేత కార్మికులందరూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్న పొదుపు ( త్రిఫ్ట్ ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళిశాఖ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు పాలడుగు గ్రామంలో చేనేత పొదుపు (త్రిఫ్ట్) పథకం ధరకఖాస్తులను చేనేత కార్మికుల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మగ్గం నేస్తూ, చేనేత వృత్తిపై అదారపడి జీవిస్తున్న చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న పొదుపు త్రిఫ్ట్ పథకం ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్మికుడు తన వేతనంలో ప్రతి నెల 1200/ రూ..లు అనుబంధ కార్మికులు 600/ రూ ల చొప్పున బ్యాంకులో జమచేస్తే, ప్రభుత్వం రెండింతలు జమచేస్తుందని, రెండు సంవత్సరాల తర్వాత తీసుకునే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..

లిఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, కార్మికులు చింతకింది సోమరాజు, లక్ష్మి, నల్ల యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రామన్నపేట, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామంలో ఇటీవల మరణించిన స్వామి కుటుంబ సభ్యులకు ఆలకుంట్ల రాజు పరామర్శించి రూ .5000 ఆర్థిక సాయం అందజేశారు. తల్లి తండ్రులు కోల్పోయిన నలుగురు పిల్లలకు మనో ధైర్యాన్ని ఇచ్చి తాను ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని చెప్పారు. తను అందుబాటులో లేనందున తన సోదరుడు అలకుంట్ల పాండు ద్వారా డబ్బులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో MRPS మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, నోముల కృష్ణ , నోముల నర్సింహా, నోముల లింగస్వామి, నోముల అర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ గౌడ్ ఎంపిక పట్ల హర్షం

మోత్కూరు ఫిబ్రవరి 14(వార్త వేదిక సూర్య): బా.జ.పా.యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా ఊట్కూరి అశోక్ గౌడ్ ఎంపిక పట్ల బా.జ.పా. మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా. పార్టీకి, అను బంధంగా విద్యార్థి, యువజన, ఆర్.ఎస్.ఎస్.సంఘాలతో పనిచేయ డమే కాకుండా రాజపేట మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్‌గా చక్కటి పరిపాలన అందించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల నుంచి అశోక్ గౌడ్‌ను జిల్లా అధ్యక్షుడుగా బా.జ.పా.రాష్ట్ర అధిష్టానం నియమించడం పట్ల శుభపరిణామన్నారు. అశోక్ నాయకత్వంలో జిల్లా బా.జ.పా మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు.





# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**- రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్**

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 14 (వార్తా వేదిక సూర్య): భువనగిరి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం అవనగంటి స్వామి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో శుక్రవారం నిర్వహించారు.

లిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఉపాధి కల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని పది జిల్లాకు 10 కోట్లతోటి మోడ్రన్ ధోబి ఘాట్లు నిర్మిస్తామని, వృత్తిదారులందరికీ రూ.10 లక్షల తోటి రుణాలు అందిస్తామని పెన్షన్, రక్షణ చట్టం, రజక ఫెడరేషన్కు పాలకవర్గం తదితర హామీలన్నిటిని వెంటనే నెరవేర్చి వృత్తిదారులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ వివిధ వృత్తులకు ప్రభుత్వ హామీలను అమలు పరచాలని స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి, ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయినా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవనుగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నరసింహ, ఐతరాజు రాములు, పొడాల బిక్షపతి భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బా.జ.పా.జిల్లా అధ్యక్షునికి సన్మానం

మోత్కూరు : ఫ్రిబ్రవరి 14 ( వార్త వేదిక సూర్య): భారతీయ జనతా పార్టీ (బా.జ.పా)జిల్లా అధ్యక్షుడు గా నూతనంగా నియమితులైన ఊట్కూరి ఆశోక్ గౌడ్ ను శుక్రవారం నాడు హైదరాబాద్‌లో ఆయన నివాసంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువలో సన్మా నించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మురళీధర్ రెడ్డి లు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అశోక్ గౌడ్ 30 ఏళ్ళు పైగా బా.జ.పా. లో చురుకైన పాత్ర చేపట్టారని ఆయన సేవలను పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షుడు గా నియమించిదన్నారు అశోక్ నియమకంతో బా.జ.పా జిల్లాలో మరింత బలోపేతం కానున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఆశోక్ గౌడ్ జిల్లాలో ప్రజల కష్టసుఖాలను భాగస్వాములై భవిష్యత్ ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మోత్కూరు ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గోల్యాల అనసూర్య కుటుంబానికి శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. గ్రామంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ పాటిమాట్ల శాఖ ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తలలిఆర్థిక సహకారంతో పార్టీలకతీతంగాలి రెండు వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించామని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వలిగొండ ఫిబ్రవరి 14 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు




కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన చెక్కులను గట్టు గణేష్ కు 14 వేలు, గుండు సుజాత కు 60 వేలు, చిన్నం సత్యనారాయణ 44 వేలు, మరియు 57 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, కల్కూరి చంద్రయ్య, బూడిద బిక్షపతి, బైరు సైదులు గౌడ్, బూడిద జహంగీర్, పోలేపాక ప్రభాకర్, పిట్టల గణేష్, దుడ్డు రమేష్, చెవ్వ మధు ముదిరాజ్, చెవ్వ చిన్న వెంకటేశం, ఎడవల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నూనెముంతల సంతోష్ గౌడ్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తా
- ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే,మండల అధ్యక్షుడు,సీనియర్ నాయకులు కృతజ్ఞతలు
- గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా



మోటకొండూరు/వార్తా వేదిక సూర్య: ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నూనెముంతల సంతోష్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



అనంతరం జరిగిన గ్రామ శాఖ ఎన్నికలో గ్రామానికి చెందిన నూనెముంతల సంతోష్ గౌడ్ నీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఎన్నిక చేశారు.వారికి మండల అధ్యక్షుడు నియమాక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామ కాంగ్రెస్ శ్రేణులు సంతోష్ గౌడ్ నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తా అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తా అని అన్నారు.ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు,మండల అధ్యక్షుడు గంగపురం మల్లేశ్,మండల,గ్రామ నాయకులకు, పెద్దలకు,యువతకు ప్రత్యేకంగా కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా వర్గాల వెంకటేశం గౌడ్ పుట్టినరోజు వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మండల పట్టణ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ వర్కల వెంకటేశం గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి మరియు మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య గారు, మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ గారు,టీడీపీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్,గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందా చారి, యాట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు రాజు,చిన్నం కృష్ణ,బొదుల గణేష్,తురిపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్టేషనరీ, విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ


చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మండల పరిధిలోని మసీదుగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన దొంతరబోయిన వెంకటేష్- మంజుల దంపతుల కుమారుడు దొంతరబోయిన శివ (చింటు) జన్మదినాన్ని పురస్కరించుకుని తిథి భోజనం



పథకంలో భాగంగా పాఠశాలకు స్టేషనరీ సామాగ్రిని, విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో పాఠశాలకు సహకారం అందజేసిన మర్రి శ్యాంసుందర్ రెడ్డి, వాకిటి భూపాల్ రెడ్డి, చెక్క సాయిమహరాజ్, కాటేపల్లి శేఖర్, ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి పదోన్నతిపై వెళ్లిన ముద్దం నీరజ లకు కృతజ్ఞతలు తెలిపారు. తిథి భోజనంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు తదితరు శుభకార్యాల సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించుటకు తమ వంతు తోడ్పాటు అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.
ఈ కార్యక్రమంలో దొంతరబోయిన శివ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు హరి ప్రసాద్ అఖిల, బంధుమిత్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు.

## కృత్రిమ మేధ(ఏఐ) అవగాహన సదస్సు

సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): సంగారెడ్డి జిల్లా పరిధిలోని జేఎన్టీయూ సుల్తాన్పూర్ యూనివర్సిటీలో కృత్రిమ మేధా ఏఐ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథి హరి సాత్విక్



వీర్ల మాట్లాడుతూ కృత్రిమ మేధా అన్ని రంగాల వారికి అనగా వ్యవసాయం, విద్యా రవాణా అందరికీ అందుబాటులో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు డిజిటల్ భవిష్యత్తు ఉపయోగపడుతుందని నేర్చుకోవాలని, ఈ ఆధునిక కాలంలో ఎంతోమందికి ఉపాధి నిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఏఐ కేంద్రాలు ఉండడం విద్యార్థులకు మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్ రాఘవేందర్ రావు, సిఎస్సి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగునీటిని తెచ్చేందుకు పూర్తి సహకారం అందిస్తా..

### - ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ పరిసర ప్రాంత రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన పూర్తి సహకారం అందిస్తానని ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శ్రీ ఆంథోల్ మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో రైతుల బృందం శుక్రవారం ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డిని కలిసి సాగునీరు లేక పడుతున్న ఇబ్బందులను వివరించారు.

బీడువారిన తమ ప్రాంతానికి సాగునీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన సహకారం అందించాలని ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి ని రైతుల బృందం కోరింది. మనకు సాగునీరు కాదు కనీసం మూగ జీవాలకు తాగు నీళ్ళు కూడా లేక కటకట లాడుతున్నమని రైతులు తమ భాగాలను ఇంజనీర్కు చెప్పుకున్నారు.

ఈ సందర్భంగా ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి కోసం మనకు రెండు అవకాశాలు ఉన్నాయని, ఒకటి శివన్నగూడెం రిజర్వాయర్ నుండి మరొకటి మైసమ్మ కత్వ నుండి రెండింటినీ 10 నుండి 15 రోజుల్లో మా ఇంజనీర్ల బృందం తో ఒక నివేదిక తయారు చేస్తామని, మీరు మన శాసన సభ్యులకు వినతి పత్రం ఇవ్వడానికి, వారు పరిశీలించడానికి సునాయాసం అవుతుందన్నారు.

మన శాసన సభ్యులు కూడా మన ప్రాంతానికి ఎలాగైనా నీళ్ళు తీసుకు రావాలని చెప్పారని శ్యాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇంజనీర్ ను కలిసిన వారిలో ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి, కె సూర్యనారాయణరెడ్డి, బూడిద జగన్ మోహన్ రెడ్డి, బూడిద యుగంధర్ రెడ్డి, బూడిద దేవేందర్ రెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కొంతం అనంత రెడ్డి, మెట్టు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# న్యాయమూర్తిపై దాడికి నిరసనగా న్యాయవాదుల నిరసన

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తి పై జరిగిన దాడిని నిరసిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ న్యాయ న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు జరగకుండా వెంటనే కఠినమైన చట్టాలు రూపొందించాలని, అదేవిధంగా న్యాయవాదుల రక్షణ చట్టంను వెంటనే అమల్లోకి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి పడమటి మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జిల్లా రమేష్, లేడీ రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, ఎస్సార్ బిక్షపతి, తడక మోహన్, పాల పరమేష్, చామట్ల జంగయ్య, ఎండి ఖయ్యూం, దేశబోయిన శ్రీశైలం, మేడి సత్యనారాయణ, జ్యోతి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# రాబోయే బడ్జెట్లో బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి

### నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



భువనగిరి, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వము రాబోయే బడ్జెట్లో బస్వాపురం రిజర్వాయర్ కు రూ. 500 కోట్ల కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం లేదని రిజర్వాయర్ కు సంబంధించిన పెండింగ్ నిధులను ఈ బడ్జెట్లో నన్న కేటాయింపులు చేసి నిధులను విడుదల చేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, వందలాది ఎకరాలు సాగులోకి రావడం వల్ల ప్రజలలో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, నిరుద్యోగ సమస్య కూడా కొంత పరిష్కారం అవుతుందని అన్నారు. రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి.ఎన్ తిమ్మాపురం, లప్పానాయక్ తండ, చొక్లా తండ ముంపు బాధితులకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాల అమలుకు రాబోవు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని, ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని, కార్పొరేషన్లకు కూడా నిధులు కేటాయించి వాటి ద్వారా దళిత, గిరిజన, వెనకబడ్డ తరగతులు, మైనార్టీల సంక్షేమానికి పాటు పడాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్ , కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# తోపుడుబండ్ల కార్మికులపై బెదిరింపులు ఆపాలి

### కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): యాదగిరిగుట్ట పట్టణంలో సోడాలు అమ్ముతూ జీవనం గడుపుతున్న కార్మికులపై కొంతమంది నాయకులు బెదిరింపులకు ,వేధింపులు గురిచేయడం ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.
శుక్రవారం రోజున యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సోడా బండ్లు నిర్వహిస్తున్న తోపుడుబండ్ల కార్మికులతో స్థానిక అంగడిలో శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి తోపుడుబండ్ల యూనియన్ -సిఐటియు సమావేశం మేడ ఐలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా తోపుడు బండ్ల ద్వారా , సోడా బండ్ల ద్వారా చిరువ్యాపారం చేస్తూ అనేక కుటుంబాలు జీవనం గడుపుతున్నాయని అలాంటి కార్మికులను పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు మాకు నెలకు కొంత డబ్బులు ఇస్తేనే మీరు సోడాలు అమ్ముకోవచ్చు అని లేదంటే కుదరదని బెదిరింపులకు గురిచేయడం సరైంది కాదని ఇప్పటికైనా బెదిరింపులు మానుకోవాలని లేని యెడల సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వాలు ఉపాధి కల్పించే పరిస్థితి లేదని స్వయం శక్తితో బతికే వారిపై ఇలా బెదిరింపులు తగవని హెచ్చరించారు.దేవాదాయ అధికారులు ఇలా బెదిరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం ప్రసిద్ధి చెందినదని ఇక్కడ చిరు వ్యాపారస్తులను కూడా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించి ఆదుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐటియు మాజీ జిల్లా కమిటి సభ్యులు బబ్బూరి పోశెట్టి, శ్రీ లక్ష్మి నర్సింహ తోపుడు బండ్ల యూనియన్-సిఐటియు వ్యవస్థాపకులు కానుగంటి రామచంద్రం , యూనియన్ అధ్యక్షులు యం ఐలయ్య, యూనియన్ నాయకులు చాట్ల వెంకటేష్ ,బాకీ సోమేశ్వర్, సోదాబత్తుల రాము,దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా మొద్దు గణేష్ నియామకం

గట్టుప్పల, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ నూతన అధ్యక్షులు గా మొద్దు గణేష్ ను ఆ సంగం జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం ఎన్నిక చేశారు. శుక్రవారం గట్టుప్పల లో ఏర్పాటు చేసిన గ్రామ శాఖ సమావేశం లో జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం లో గత 30 సంవత్సరాలనుండి సుదీర్ఘమైనా పోరాటం చేస్తున్న ఘనత మంద కృష్ణ మాదిగ దే అన్నారు. 11% మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ లకు చట్టభద్దత కల్పించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.దండోరా ఉద్యమం లో అసూవులు బాసిన అమరుల సాక్షిగా రాబోయే కొద్దీ రోజుల్లో పూర్తి స్థాయిలో అమలు జరుగుతుందని, ఆ విజయం ఎం ఆర్ పి ఎస్ పోరాట పలంగా నెరవేరాబోతుందని అన్నారు.
ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బరిగేల లింగయ్య , మండల కన్వీనర్ తలారి సాయిలు, కో కన్వీనర్ ఖమ్మం రాజశేఖర్,మొద్దు మల్లేష్ నూతన కమిటీ అధికార ప్రతినిధి గా ఖమ్మం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కోమిరే శ్రీనివాస్, ఖమ్మం నరేష్ కోశాధికారి గా ఖమ్మం చంద్రయ్య, ప్రచార కార్యదర్శి మొద్దు నవీన్, ఎర్ర కుమార్,సహాయ కార్యదర్శి కుర్మతి నర్సింహా, సంయుక్త కార్యదర్శి గా ఖమ్మం రాంబాబు, సుధాకర్ కార్యవర్గ సభ్యులుగా వడ్డేపల్లి సైదులు,దుబ్బాక మహేందర్,మొద్దు కుమార్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.










## నల్లగొండ పట్టణంలోని లతీఫ్ సాహెబ్ గుట్టపై

# చెలరేగిన మంటలు...

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14(వార్తా వేదిక సూర్య):
నల్లగొండ పట్టణ కేంద్రం లోని లతీఫ్ సాహెబ్ గుట్టపై శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో ఘటనా స్థలానికి



డిఎస్పి,వన్ టౌన్ పోలీసులు, ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. చెలరేగిన మంటలను పోలీసులు అదుపులోకి తెచ్చారు.పోలీసులు సకాలంలో స్పందించి మంటలు అదుపుచేయడం తో ప్రమాదం తప్పింది.

## పుల్వమా ఉగ్ర దాడిలో అమరవీరులైన వీర జవాన్లకు నివాళులు అర్పించిన మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ అసోసియేషన్


నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14(వార్తా వేదిక సూర్య):
పుల్వమా ఉగ్ర దాడిలో అమరవీరులైన వీర జవాన్లకు భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ అసోసియేషన్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లందాస్ జగదీశ్వర్,కార్యదర్శి పిల్లి వెంకటేశ్వర్లు,కోశాధికారిభూపతి శ్రీనివాస్,




ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వర్, ఉపకర్యదర్శిలు కోయ శేఖర్ రెడ్డి,మిర్యాల గణేష్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్,వెంకటేశ్వర్లు,సంతోష్,ప్రభాకర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగాం సురేష్ మరియు శ్రీనివాస్, ఆదినారాయణ,సత్యనారాయణ,అలాగే బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి14 (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలో పేర్వాల గ్రామం నేరడగుమ్ము మండలంకు చెందిన కొండోజు విక్రమ చారి శిల్ప రిసెప్షన్ వేడుకలలో గురువారం నాడు కొండమల్లేపల్లి జనప్రియ గార్డెన్ లొ నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన



సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పేర్వాల మాజీ సర్పంచ్ ఎస్.కె బషీర్ పేర్వాల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ బెజవాడ లక్ష్మయ్య మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి సైదులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తుమ్మలపల్లి కరుణాకర్ రెడ్డి తుమ్మలపల్లి సురేందర్ రెడ్డి కేతావత్ పాలెంక నాయక్ కంచర్ల యాదగిరి రెడ్డి పొంగాల శ్రీనివాసరెడ్డి డి ప్రభాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

## తమిళనాడులో బుల్లెట్‌పై తిరుగుతున్నాడని

# దళితుని రెండు చేతుల నరికివేత

### దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్య

**కులోన్మాధులను కఠినంగా శిక్షించాలి**

**10 కోట్ల పరిహారం అందించాలి.**

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య):
తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులను నరకడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితులను ఇంకా మనుషులుగా చూడడం లేదని ఈ వివక్షతలను రూపుమాపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని పాలడగు నాగార్జున అన్నారు.



ఈ దేశంలో మోడీ మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషిస్తున్నాడని మోడి మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దళితులపై దాడులు తీవ్రమయ్యాయని అన్నారు.మనుధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.ఉత్తర భారత దేశంలో దళితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధమైన పరంపరను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తున్నారన్నారు. మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాధ దాడులపై ఈ పాలకులు స్పందించడం లేదన్నారు.బుల్లెట్ బైక్ పై తిరిగి అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అన్నారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు దళితులకు వర్తించవా అన్నారు.దళిత యువకుని చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్షలు విధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు మరింత పెట్రేగిపోతున్నాయని వారన్నారు. సమసమానత్వాన్ని నెలకొల్పాల్సిన పాలకులు అసమానత్వలను సృష్టిస్తున్నారని ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో ఈ వివక్షతలు మంచిది కాదన్నారు.






# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిఖ జిల్లా కలెక్టర్ తనిఖీ

**విద్యార్థినిలు అనారోగ్యం పాలు కాకుండా కేజీబీవీల పరిసరాలతో పాటు వంట గది, ఇతర గదులను శుభ్రంగా ఉంచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య):
విద్యార్థినిలు అనారోగ్యం పాలు కాకుండా కేజీబీవీల పరిసరాలతో పాటు వంట గది, ఇతర గదులను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా శాలిగౌరారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె వంటగదిని, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించగా అవి రెండు అపరిశుభ్రంగా ఉండుట పై అసహనం వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు వంటగదిని, మురుగునీరు ప్రవహించే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినీలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం, విద్య తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు . కేజీబీవీ పాఠశాలలో కోతుల బెడద



ఉందని ,తమకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు .

అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న శాలిగౌరారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను,



ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

# సంత్ సేవలాల్ సకల జాతులకు ఆదర్శప్రాయులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14(వార్తా వేదిక సూర్య)
శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ (15 ఫిబ్రవరి 1739 – 4 డిసెంబర్ 1806) బంజారాల ఆరాధ్య దైవం.అతను హిందూ ధర్మం గురించి బంజారాలకు తెలియజేసి వారిలో సత్ప్రవర్తనను నింపారు. సేవాలాల్ మహరాజ్ జయంతినీ పురస్కరించుకుని ఫిబ్రవరి 15న బంజారా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించింది.

### జీవిత విశేషాలు

సేవాలాల్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తాండలోని రామావత్ భీమానాయక్,ధర్మణి దంపతులకు 1739 లో కాళయుక్తి నామ సంవత్సరం మాఘమాసం శుక్లపక్షం ఫిబ్రవరి 15 ఆదివారం నాడు జన్మించారు. సేవాలాల్ పెరిగిన తరువాత కొంతకాలంలో మేరమ్మగా పిలువబడే జగదాంబ దేవి ప్రత్యక్షమై సేవాలాల్‌ని నాకు అప్పజెప్పమని భీమనాయక్‌ను అడుగుతుంది. అమ్మ వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు.తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాఖాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచు కోలేదని అంటాడు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాలకు గురి చేస్తుంది. అయిన సేవాలాల్ చలించడు.చివరకు తండాలను, కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తండావాసులు, తాండ రాజ్యం నుంచి అతనిని బహిష్కరిస్తారు. కానీ అమ్మవారికి మేకలను బలి ఇవ్వకుండ అమ్మవారు శాంతించరని ప్రజలు నమ్ముతారు.వారి కోరిక మేరకు ఏడు దేవతలు (సాతీ భావానీ)లకు మేకపోతు బలి ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు.ఏడు మేకలను ఏడుగురు అమ్మవారుల ముందు ఉంచుతారు. కాని సేవాలాల్ ప్రజల మూఢనమ్మకానికి ఏకీభవించడు.ఎందుకంటే ఆయన అమాయక మూగ జీవుల్ని బలి ఇస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే తానే బలైపోతానని సేవాలాల్ ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకొని అమ్మవారి కాళ్ల దగ్గర పడేస్తారు.తన రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు.

అమ్మవారు సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది.ఇన్నాళ్లు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు. నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు అయిన ఇతని నాయకత్వంలో ప్రయణించండి అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు.

### లీలలు

సేవాలాల్‌కు అనేక లీలలు ఉన్నాయి ఆకలితో ఉన్న వారందరికీ ఆహారం పెట్టేవాడు.ఆవుల వెంట అడవులకు పోయేటప్పుడు తన తల్లి సద్ది కట్టిస్తే అది ఎవరికో ఇచ్చి బంక మట్టితో రొట్టెలు చేసి తినేవాడు.

### బోధనలు

ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన



భవాని గురించి అమ్మను పూజించాలని,కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహారాజ్‌గారు,హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్ఠల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు.ఆక్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది.ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు.

### మహిమలు

సంత్ సేవాలాల్ మహరాజ్ మహిమలు అద్భుతమైనవి. వీటి మీద అనేక కథనాలు కలవు.వాటిలో పురుషున్ని స్త్రీగా మార్చడం,ఒక ముంత బియ్యంతో అనేక మందికి భోజనాలు పెట్టడం, చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం,విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీయం చేయడం. ఉదృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తాండ ప్రజలను, ఆవులను దాటించడం. సేవాలాల్‌కు అపకీర్తి తీసుకురావాలని జాదూగర్ వడితియా ఒక పురుసుడికి ఆడవేషం వేసి తీసుకువచ్చి సంతానం ప్రసాదించాలని కోరతాడు. సేవాలాల్ తథాస్తు అంటూ దీవిస్తాడు. నిజంగానే ఆ పురుషుడు స్త్రీగా మారిపోతాడు. అలాగే సేవాలాల్ దర్బారులోనికి తలవంచి ప్రవేశించడానికి అతడి ప్రవేశ మార్గంలో చిన్న తలుపును ఏర్పాటు చేయగా సేవాలాల్ తన ఆకారాన్ని కుదించుకుని తలవంచకుండానే ఆ దర్వాజాలో నుండి ప్రవేశిస్తాడు. అలాగే సేవాలాల్‌ను బావిలో దిగి సన్నని నూలు పోగు ఆధారంతో పైకి వచ్చి తన భక్తిని నిరూపించారు.


హైదరాబాదులోని బంజారాహిల్స్ లో బంజారాలు వివిధ పంటలను పండించుకోగా క్రితం ఏడాది కరువు రావడంతో అప్పటి నిజాం ప్రభుత్వానికి పన్నులు చెల్లించలేకపోయారు. సేవాలాల్ మాటలు విని వారు పన్ను నిజాం ప్రభుత్వానికి కట్టలేదు.కోపంతో రగిలిపోయిన నిజాం ప్రభువు బంజారాల పంటలను తగలబెడతాడు.అట్టి విషయాన్ని తెలుసుకుని సేవాలాల్ బంజరాల పంటలను తన మహిమలతో పునరుద్ధరింపచేశాడని, అప్పుడు నిజాం ప్రభువు కూడా సేవలాల్ మహారాజ్ మహిమలను గుర్తించి భక్తితో సేవలాల్ మహారాజుని కొనియాడారని ప్రజలు ఇప్పటికీ విశ్వసిస్తున్నారు.

### ఉద్యమాలు

సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో ఫేరి ఫర్ ఒకటి పేరి అనగా ఆంగ్లేయులు, ఇస్లామ్ పై యుధం చేయడం ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి అన్ని ముఖ్యమైనవి.

### బంజారాల కోరిక

బంజారా జాతిని జాగృతం చేసి ఐక్యమత్యంతో ఒక తాటిపై నడిపి ఈరోజు బంజారా జాతికి ఒక గౌరవం తెచ్చి పెట్టిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేయాలని, వారి జయంతి సందర్భంగా సాధారణ సెలవు ప్రకటించాలని, ప్రతి తండాలలో సేవలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని బంజారా జాతి బిడ్డలు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వారి కోరికలను తీరుస్తారని ఆశిస్తూ....



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మంచి నీటి కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

**- కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14(వార్త వేదిక సూర్య):** మంచి నీటి కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పేర్కొన్నారు. శుక్రవారం మహ్మద్ గూడ ప్రాంతాల్లో వివిధ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆమె ఎక్కడ సమస్య ఉందో వెంటనే గుర్తించి సమస్య పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రానున్నది ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరత ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా ఉండాలని కోరారు ఎవరైనా నీటిని వృథా చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య,బి అర్ ఎస్ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## మణికొండ మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభగల ధనరాజ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ను బీఆర్ఎస్ నాయకులు





మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 350 మంది సఫై కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. గత 2023 సంవత్సరంలో పెరిగిన జీతాలు ఇప్పటికీ పెరగడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అవుట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. సఫాయి కార్మికుడు చనిపోతే అతనికి కనీస అవసరాలు తీర్చలేదని, అతని భార్యకు ఉద్యోగం ఇచ్చినప్పటికీ వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్, లక్ష్మణరావు, విటల్, ఏర్పుల శ్రీకాంత్, ఉపేందర్ నాథ్ రెడ్డి, బండమీది మల్లేష్, సంఘం శ్రీకాంత్, మహేశ్వరం సుమన్, యాలాల కిరణ్, దిలీప్, భానుచందర్, సంతోష్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పరామర్శించిన బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మొయినాబాద్, ఫిబ్రవరి 14 ( వార్తా వేదిక సూర్య):** చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కలిసి పరామర్శించిన బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. రంగరాజన్పై జరిగిన దాడికి తీవ్రంగా ఖండిస్తున్నాను తెలంగాణ హెూం శాఖ మంత్రి హెూం శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉంది కాబట్టి ఆయన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ



రాజన్తో ఫోన్లో మాట్లాడినట్టు ఆయనకు ధైర్యం చెప్పినట్టు, భరోసా కల్పించినట్టు, నిందితులను శిక్షిస్తామని చెప్పినట్లు రంగరాజన్ నాకు తెలిపారు దానికి నేను సీఎంకి ధన్యవాదములు తెలుపుతున్నాను.

ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు వెంకటేష్ నేత మాజీ ఎంపీ బెల్లంపల్లి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భారత్, పృధ్విరాజ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చ్ 2న డేసిబుల్ డాష్ 2025 - రన్ ఫర్ హియరింగ్

**3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య):** వినికిడి సమస్యలపై అవగాహన కల్పించేందుకు మార్చ్ 2వ తేదిన గచ్చిబౌలిలో డేసిబుల్ డాష్ 2025-రన్ ఫర్ హియరింగ్ రన్కు సంబంధించిన పోస్టర్ను ఈఎన్టీ సర్జన్, ఫౌండేషన్ చైర్మన్ డా. ప్రకాష్, ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. అశ్విని అమరేశ్వర్ తోపాటు రంగారెడ్డి జిల్లా జడ్జి అమిత రాణి, కీర్తి కొలంబస్ కాఫీ అధినేత డాక్టర్. సోనాలి చతుర్వేది %వీదీదీూ%, ఇంటెలిజెన్స్ ఐజి శిరీష, డా. ప్రేమ్ నాత్ బల్లా అడ్వైసర్ తెలంగాణ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్స్ అసోసియేషన్, డా. ఆరిఫ్ షేక్ ట్రెజరర్, %ూూూూూూ%, కలిసి పంజాగుట్ట లోని కొలంబస్ కాఫీ - ధ కోజీ ఈటరి నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ 2%ఎ, 5ఎ, 10ఎ%, వర్చువల్ రన్ తో పాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను మైక్రోకేర్ ఈఎన్టి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ జూబ్లీహిల్స్, కేపీహెచ్బీ బ్రాంచ్ నందు మార్చ్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వినికిడి లోపాలతో బాధపడుతున్న వారు తమ ఫౌండేషన్ వెబ్సైట్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం వెబ్సైట్ https://decibelldash.com/and 9122233354, 9122233374 సంప్రదించాలని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌర్య ఫౌండేషన్, మైక్రో ఈఎన్ టీ ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో 2k, 5k, 10k అండ్ వర్చువల్ రన్ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వినికిడి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఎంతోమంది పూర్తిగా వినికిడి కోల్పోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో శిశువు జన్మించిన వెంటనే వినికిడి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తిస్తే తక్షణమే చికిత్సలు అందిస్తారని చెప్పారు. అటువంటి విధానం దేశంలో లేకపోవడంతో వినికిడి సమస్యతో జన్మించిన వారు తగిన సమయంలో చికిత్సలు అందించకపోతే జీవితకాలం వినికిడి లోపంతో బాధపడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వినికిడి సమస్యల ప్రాధాన్యత, స్క్రీనింగ్ పరీక్షలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్స విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించిన నిమిత్తం రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌లను పరామర్శించిన బీజేపీ నేత ఎంపీ ఈటెల రాజేందర్



**మొయినాబాద్ ఫిబ్రవరి 14 (వార్త వేదిక సూర్య):** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన బీజేపీ నేత ఎంపీ ఈటెల రాజేందర్ గొప్ప విశ్వాసాలతో వర్ధిల్లు దేశం భారతదేశం సర్వేజనే సుఖినోభవంతు అని కోరుకునే దేశం మనది 500 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ దేవాలయ సన్నిధిలో దాడులు చేయడం మన సంస్కృతి కాదు ఈ దాడిని సభ్య సమాజం అసహించుకుంటుంది ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఇటువంటి దాడులు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిదితులంపై కఠిన చర్యలు తీసుకోవాలి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ఈటెల జాతికి వెలుగునిచ్చే, దేశప్రజల ఆత్మగౌరవం పెంచే, స్వార్థం లేకుండా పనిచేసే మోడీ గారి పై ఇలాంటి మాటలు సూర్యుని పై ఉమ్మి వేసినట్లే అది తిరిగి మన పైనే పడుతుంది కోట్ల మంది దేశ ప్రజలే నా కుటుంబం అనుకునే ప్రధానిపై ఎలాంటి చిల్లర వ్యాఖ్యలు సమంజసం కాదు పెద్దలను గోరవించడం ముఖ్య మంత్రి నేర్చుకోవాలి, అధికారం వస్తే సేవకుడి గా ఉన్నాడు కానీ మీలా అధికారం రాగానే అహంకారంతో ప్రజల ఇల్లులు కులగోట్టలేదు. మోడీతో గోక్కోవడం అంటే ధర్మంతో పెట్టుకోవడమే, పేద ప్రజలతో బ్రతుకులతో గోకున్నట్లు, నలుగురు కొట్టే చపట్ల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గత ప్రభుత్వాల గతే మీకు పడుతుంది.

## దివంగత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్యకు నివాళులర్పించిన బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదర్ సంజీవయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు అన్నారు. శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య జయంతిని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. దామోదర్ సంజీవయ్య ముఖ్యమంత్రిగా అనేక కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆయన నిరంతరం బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి చంద్రశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, తెలంగాణ రాష్ట్ర మాల, మాదిగ ఉపకులాల ప్రధాన కార్యదర్శి కావలి అనంతరం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకరరావు మాదిగ, పత్యార నరసింహ, కొత్తపల్లి సంతోష్, ప్రీతం రాజ్, పీర్లపల్లి నవీన్, ప్రసాద్, పద్మ, బండి నరసింహా, సిపిఐ సీనియర్ నాయకులు, బొట్టు మహేష్, గంట మోహన్ రావు, పలు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలు

- రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుంది, భూగర్భ జల వనరులు పెరిగాయి
- హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును నాబార్డు ప్రోత్సహించాలి
- గత పది సంవత్సరాలు సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారు
- ఐకెపిల ద్వారా ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలి
- వ్యవసాయ పంపు సెట్లు క్రమంగా సోలార్ పవర్ పంపుసెట్లుగా మార్చేందుకు దృష్టి సారించాలి
- గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్‌గా నిలపాలి
- నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 ( వార్తా వేదిక సూర్య):**
దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (gsdp) 15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5%. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలగా ఉందని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నాం అనేదే మెరుగైన ప్రయాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివర్ణించారు.

ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలో పేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని, నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయ డంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. విపరీతమైన ఎండ ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ దేశంలో అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించారని వివరించారు. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి మనదేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని తెలంగాణలోనూ ఆయిల్ ఫామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. మన రాష్ట్రం మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు పేరుగాంచిన రాష్ట్రం. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులు నాబార్డు చేపట్టాలని కోరారు.

మహారాష్ట్రలో ఆల్ ఫోన్స్ రకం మామిడిని సాగు చేస్తున్నారు. ఇది ఎగుమతిలో ఒక మోడల్ గా ఉన్నది. మహారాష్ట్ర తరహా భూమి, ఇతర వనరులు మన రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో ఆల్ ఫోన్స్ రకం మామిడి సాగుకు రైతులను ప్రోత్సహించాలని కోరారు.

గత పది సంవత్సరాలపాటు పాలించిన వారు రాష్ట్రంలో సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారని తిరిగి ఆ రంగం వైపు వ్యవసాయ శాఖ, నాబార్డు అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రీన్ హౌస్, పాలీ హౌస్, డ్రిప్, స్ప్రింక్లర్ ల ద్వారా పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ క్రెడిట్ వ్యవస్థలను విస్తరించాలని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కెన్యా దేశం M -pesa ద్వారా ఆత్మక మార్పు తెచ్చిందని ఉదహరించారు.

సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి సహకారం అందించి సుస్థిరమైన అభివృద్ధి సాధనకు నాబార్డ్ ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ప్రస్తుతం ఉచిత విద్యుత్తు పథకం ద్వారా కొనసాగుతున్నాయి, వీటిని క్రమంగా సోలార్ పంపుసెట్లు గా మార్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. సోలార్ వైపు వెళ్లడం మూలంగా ఆర్థికంగా లాభం పొందడమే కాదు, వాతావరణ కాలుష్యాన్ని పెద్ద సంఖ్యలో తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.


గ్రీన్ పవర్ ఉత్పత్తిలో జర్మనీ ప్రపంచ లీడర్ గా ఉంది.. ఈ రంగంలో దేశంలో మన రాష్ట్రం లీడర్గా ఎదిగేందుకు నాబార్డు సహకారం అందించాలన్నారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ఇంధన శాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రైతులకు సాగు భూములు అందజేశాం, ఆ భూముల్లో పామాయిల్, అవకాడో, వెదురు వంటి పంటల సాగును ప్రోత్సహించండి.. ఫలితంగా అటవీ విస్తీర్ణంను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
15, ఫిబ్రవరి 2025



# సినీ వార్తలు

## మెగా పవర్‌స్టార్ కోసం ముగ్గురా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఎంత బిజీ హీరో అన్నది చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం బుచ్చిబాబుతో తన 16వ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇది పూర్తయిన వెంటనే సుకుమార్ తో 17వ సినిమా మొదలు పెడతాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ అవ్వడనికి ఎలా లేదన్నా? మూడేళ్లకు పైగా సమయం పడుతుంది. అయినా చరణ్ కోసం క్యూలో ఉన్న దర్శకులు చాలా మంది ఉన్నారు. చరణ్ ఐదేళ్ల తర్వాత డేట్లు ఇచ్చినా? పర్వాలేదు మేము వెయిట్ చేస్తాం అని కాచుకుని కుర్చున్నారు కొందరు. అందులో ఈ ముగ్గురు దర్శకులు కాస్త ముందున్నట్లు కనిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ మేకర్ నికిల్ నగేష్ చరణ్ ఇమేజ్ కి తగ్గ ఓ డిఫరెంట్ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. అది పౌరాణిక నేపథ్యంలో సాగే కథ అని సమాచారం. చరణ్ కి వినిపించాడా? లేదా? అన్నది క్లారిటీ లేదు గానీ..వింటే మాత్రం నో చెప్పకుండా ఒప్పుకుంటాడు అనే కాన్ఫిడెన్స్ తో నిఖిల్ ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే తెలుగు నుంచి – హాయ్ నాన్న – ఫేం శౌర్యువ్ సెకెండ్ ప్లేస్ లో ఉన్నాడు. హాయ్ నాన్నతో శౌర్యువ్‌కి దర్శకుడిగా మంచి పేరొచ్చింది. ఆ సినిమా కమర్షియల్‌గా సక్సస్ అవ్వలేదు గానీ విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. ఈ నేపథ్యంలో శౌర్యువ్ కూడా చరణ్ కోసం ఓ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. చరణ్ పాన్ ఇండిమా ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని సిద్దం చేసిన స్టోరీ అని సన్నిహితుల నుంచి తెలిసింది. అలాగే మరో వైపు ఓ ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ కూడా చరణ్ కోసం వెయిటింగ్ లో ఉన్నాడుట. తమిళ్ లో అతడు పేరున్న డైరెక్టర్ అని గతంలో చరణ్ కూడా తనతో సినిమా చేయమని రిక్వెస్ట్ చేసినట్లు ప్రచారం జరిగింది.

## 'జగన్నాథ్' టీజర్ లాంచ్



భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్, సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ 'జగన్నాథ్'. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాక్‌స్టార్ మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా జరిగిన 'జగన్నాథ్' మూవీ టీజర్ లాంచ్ వేడుకలో జబర్దస్త్ కామెడియన్స్ అప్పరావు, వినోదిని, గడ్డం నవీన్ పాల్గొని వినోదం పంచారు.

ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. 'జగన్నాథ్' మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. తమ్ముడు 'రాయలసీమ' భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతి ఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజుల్లో సినిమా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో ఈ సినిమా తీశారు. కోటి రూపాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసింది పెద్ద సినిమా అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాకపోతే, బాగుందా? బాగాలేదా? అనేదే ఉంటుంది. ఈ సినిమా 'జగన్నాథ్' మూవీ హిట్ కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ మూవీ టీం." అని అన్నారు.



## కిచ్చా సుదీప్ 'మ్యాక్స్'

మాస్ ఎంటర్‌టైనర్ ఆఫ్ ది ఇయర్ అయిన 'మ్యాక్స్' డిజిటల్ ప్రీమియర్‌ను జీ5 ప్రకటించింది, కన్నడ బాద్ షా రీసెంట్ బ్లాక్ బస్టర్ 'మ్యాక్స్' మూవీ ఫిబ్రవరి 15న రాత్రి 7:30 గంటలకు జీ5లో స్ట్రీమింగ్ కానుంది.

నూతన దర్శకుడు విజయ్ కార్తికేయ డైరెక్షన్‌లో వచ్చిన ఈ హై ఆక్టేన్, హార్ట్ రేసింగ్ రోలర్‌కోస్టర్ మూవీకి థియేటర్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాస్ అవతార్‌లో కిచ్చా సుదీప్ చాలా కొత్తగా కనిపించారు. కన్నడ బాక్సాఫీస్ వద్ద మ్యాక్స్ రికార్డులు సృష్టించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళంలోనూ మంచి ఆదరణను దక్కించుకుంది. కిచ్చా సుదీప్‌తో పాటుగా ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, సంయుక్త హెూర్నాడ్, సుకృతా వాగ్లే, సునీల్, అనిరుధ్ భట్ వంటి వారి నటించి మెప్పించారు. కలైపులి ఎస్. థాను (వి క్రియేషన్స్), కిచ్చా సుదీప (కిచ్చా క్రియేషన్స్) నిర్మించిన ఈ థ్రిల్లింగ్ చిత్రం ఇప్పటికే 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన కన్నడ చిత్రంగా నిలిచింది. ఇక ఈ మ్యాక్స్ జీ5లోకి వచ్చే సమయం ఆసన్నమైంది. పోలీసు ఇన్‌స్పెక్టర్ అర్జున్ మహాక్షయ్ (కిచ్చా సుదీప్)గా మ్యాక్స్‌లో కిచ్చా సుదీప్ అదరగొట్టేశారు. పోలీస్ ఆఫీసర్ పవర్, గ్యాంగ్ స్టర్‌లను పరుగులు పెట్టించే నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ పాత్రలో కిచ్చా సుదీప్ మెప్పించారు. ఒక్క రాత్రిలో జరిగే ఘటనలను ఎంతో గ్రిప్పింగ్‌గా చూపించి ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నారు. జీ5లోకి మ్యాక్స్ డిజిటల్ స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా.. జీ5 ప్రతినిధి మాట్లాడుతూ.. 'అల్టిమేట్ మాస్ బ్లాక్‌బస్టర్ అయిన మ్యాక్స్ చిత్రాన్ని జీ5 ప్రేక్షకులకు అందించడం పట్ల మేం సంతోషంగా ఉన్నాం. కిచ్చా సుదీప్, సినిమా టీం ఇచ్చిన ఈ సహకారం మాకు ఒక అద్భుతమైన మైలురాయిని అందించేలా చేసింది.



## హారర్ థ్రిల్లర్ 'శంబాల' ఫస్ట్ లుక్

విమర్శకుల ప్రశంసలు పొందిన కృష్ణమ్మ చిత్రంలో తన పాత్రతో అందరినీ ఆకట్టుకున్నారు అర్చన అయ్యర్. ప్రస్తుతం అర్చన అయ్యర్ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం మేకర్లు ఈ చిత్రంలోని ఒక్కో క్యారెక్టర్‌ను రివీల్ చేస్తూ వస్తున్నారు. ఆది సాయికుమార్, స్వాసిక పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా అర్చన అయ్యర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. దేవీ పాత్రలో అర్చన అయ్యర్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అర్చన ఎరుపు చీరలో కనిపిస్తోంది.

ఇంటెన్స్ ఎమోషన్స్‌ను పలికిస్తూ కనిపించింది. బ్యాక్ గ్రౌండ్‌లో పంట, గుడి, పక్షులు, దిష్టిబొమ్మ ఇలా అన్నీ కూడా చాలా క్యూరియాసిటీని పెంచేలా ఉన్నాయి. పోస్టర్లతోనే అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తోంది చిత్రయూనిట్. యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రామిసింగ్ హీరో ఆది సాయికుమార్ జియో సైంటిస్ట్ పాత్రను పోషిస్తున్నారు.


## ఇది తండ్రి కొడుకుల ప్రేమికుల రోజు- నాని



స్లేట్ పెన్సిల్ స్టోరీస్ పతాకంపై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృధ్వీ పోలవరపు నిర్మాతగా సముద్రఖని ప్రధానపాత్రలో నటించిన ద్విభాషా చిత్రం 'రామం రాఘవం'.

హీరో నాని మాట్లాడుతూ– " రామం రాఘవం" ట్రైలర్‌ను నా చేతులమీదుగా విడుదల చేయటం ఆనందంగా ఉంది. ముఖ్యంగా ధన్‌రాజ్ నాకు కెరీర్ మొదట్నుండి పరిచయం. అప్పుడే అతని టాలెంట్ రేంజ్ ఏంటో నాకు తెలుసు. అందుకే 'రామం రాఘవం' సినిమాని ధన్‌రాజ్ దర్శకత్వం వహించాడంటే నాకు పెద్దగా ఆశ్చర్యం అనిపించలేదు. ధన్‌రాజ్ కామెడి సినిమా తీస్తాడేమో అనుకున్న నన్ను ట్రైలర్ చూపించి ఎమోషనల్ డ్రైవ్‌లోకి తీసుకెళ్లాడు. సముద్రఖని అన్న వర్క్ అంటే వ్యక్తిగతంగా నాకు ఎంతో ఇష్టం. ఆయన నేను ఫ్యామిలీలా ఉంటాము. నిర్మాత పృధ్వీ పోలవరపు మంచి కంటెంట్ ఉన్న సినిమాని నిర్మించటం మంచి విషయం. 'శశి' సినిమాలో " ఒకే ఒక లోకం నువ్వు..... " పాట నాకు ఎంతో ఇష్టం. ఆ సినిమాకి సంగీతాన్నిచ్చిన అరుణ్ చిలివేరు 'రామం రాఘవం' సినిమాకు చక్కని సంగీతాన్ని ఇచ్చారని ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతుంది. టీమందరికి ఆల్ ది బెస్ట్ చెప్తూ 21వ తారీకు కోసం ఎదురు చూస్తున్నా " అన్నారు. సముద్రఖని మాట్లాడుతూ–" నా సొంత తమ్ముడులాంటి నాని 'రామం రాఘవం' ట్రైలర్‌లాంచ్ చేయటం సంతోషంగా ఉంది. ధన్ రాజు దర్శకత్వంలో ఫిబ్రవరి 21న వస్తున్న మా సినిమాని థియేటర్‌లో చూసి నన్ను మా టీమ్‌ని ఆశీర్వదించండి" అన్నారు.

## "డార్క్ నైట్" టీజర్ రిలీజ్



పూర్ణ ప్రదాన పాత్రలో పి.19 ట్రాన్సమీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన కథ, వీకెండ్ లవ్,పి వి ఎస్ గరుడవేగా,24 కిస్సెస్, కథ కంచికి మనం ఇంటికి, ప్రేమదేశం, మనమే వంటి చిత్రాలలో నటించిన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్ కి సిధమైంది. కాగా ఈ రోజు ఉదయం దర్శకుడు వి వి వినాయక్ చేతుల మీదుగా చిత్రానికి చెందిన రిలీజ్ ను సోనీ మ్యూజిక్ ద్వార విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ మాట్లాడుతూ : " సురేష్ రెడ్డిగారు మా ప్రాంతం నుండి వచ్చి నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు డార్క్ నైట్ చిత్రంతో పరిచయం అయ్యారు చాలా సంతోషం. ప్రస్తుతం థ్రిల్లర్ కథ చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు ముఖ్యంగా యూత్, పి.19 ట్రాన్సమీడియా స్టూడియోస్ బ్యానర్ లో తొలి చిత్రంగా పూర్ణ, త్రిగుణ్ మెయిన్ లీడ్ గా వస్తున్నడార్క్ నైట్ తప్పక విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్రం విజయం తో ఆయన మరిన్ని చిత్రాలు తీసి తెలుగు సినీ పరిశ్రమ లో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు.

## నా లవ్ స్టోరీ ఫస్ట్ లుక్ పోస్టర్

మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్ల పై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న నా లవ్ స్టోరీ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను. "ఆర్ఎక్స్ 100 చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ నా లవ్ స్టోరీ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ గారి దగ్గర అసిస్టెంట్స్ గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్‌గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ చిత్ర దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ.."మా పోస్టర్ లాంచ్ చేసిన నా దర్శక మిత్రులు అజయ్ భూపతి గారికి ధన్యవాదాలు" అని చెప్పారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**